మన్నవరంలో ఆర్సీఎన్ క్రికెట్ టోర్నమెంట్

శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జనవరి 18

శ్రీకాళహస్తి నియోజకవర్గం లోని రూరల్ ప్రాంతాల్లో ఉన్న యువత క్రీడల్లో రాణించేలా సంక్రాంతి సందర్భంగా శ్రీకాళహస్తి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు మన్నవరం నందు ఆర్సీఎన్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. గత పది రోజులుగా ఈ టోర్నమెంట్ నందు 22 జట్టులు పాల్గొనగా. మొదటి స్థానంలో కమ్మకొత్తూరు రెండవ స్థానంలో రాజుగుంట నిలిచాయి. శనివారం ఫైనల్ మ్యాచ్ జరగగా ముఖ్య అతిథిగా రంగినేని చెంచయ్య నాయుడు పాల్గొని, గెలిచిన వారికి జ్ఞాపికలు మరియు మొదటి బహుమతి గా 30000/- మరియు రెండవ బహుమతి గా 20,000/- మ్యాన్ ఆఫ్ ద టోర్నమెంట్ 5000/- బహుమతులు అందజేశారు. రానున్న రోజుల్లో యువతలో క్రీడా స్ఫూర్తిని నింపుటకై ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపడుతామని రంగినేని తెలిపారు.

పెన్ పవర్
నెల్లూరు | తిరుపతి | చిత్తూరు

పంచాయతీ కార్యదర్శుల సంక్షేమ సంఘం కాలమానిని ఆవిష్కరణ

పలమనేరు జనవరి 18,(పెన్ పవర్)

పంచాయతీ కార్యదర్శుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2025 కాలమానిని స్థానిక ఎన్జీవో హోం నందు నిర్వహించిన కార్యక్రమంలో శనివారం ఏపీఎన్జీఓ సంఘం అధ్యక్షులు ఆనందబాబు, కార్యదర్శి జయమ్మ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సంఘం అసోసియేట్ అధ్యక్షుడు హరి మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో ప్రజలకు నిత్యావసర సేవలను అందిస్తూ కీలకమైనటువంటి పాత్ర నిర్వహిస్తున్నారని అట్టివారి సమస్యలపై ఇకనైనా ప్రభుత్వం దృష్టి సారించి సానుకూలంగా పరిష్కరించాలన్నారు. పదోన్నతులు కల్పించి ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.నాయకులు బి.ఎన్.సుధాకర్ రావ్ మాట్లాడుతూ.. పంచాయతీ కార్యదర్శులకు ఒక జాబ్ చార్ట్ ప్రకారం లేకుండా ఏవేవో పనులు అప్పగించి ప్రతి రోజూ పరీక్ష పెట్టినట్టుందన్నారు. సచివాలయ సిబ్బంది హేతుబద్ధీకరణ ప్రతిపాదనలను ప్రభుత్వం తప్పనిసరిగా ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి నిర్ణయాలు తీసుకోవాలని సచివాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రమణ కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సురేష్ బాబు,వేణుగోపాల్, మధు,సుబ్రమణ్యం, జఫ్రుల్లా,రాంబాబు, గణేష్,సురేష్, బిందు,జయకుమార్, బాలాజీ,విజయ్, కిరణ్,సురేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆశయ సాధనకు కృషి చేస్తాను

రాష్ట్రాన్ని ప్రగతిపథంలో చంద్రబాబు నడిపిస్తున్నారు

రక్తదాన శిబిరం ప్రారంభించి రక్తదానం చేసిన ఎమ్మెల్యే

కావలి పెన్ పవర్ జనవరి 18

ఎన్టీఆర్ సేవలు ఎనలేనివని, వారి ఆశయ సాధనకు కావలి తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, తెలుగు ప్రజల ఆరాధ్య దైవం నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి కార్యక్రమం కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో కావలి పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. కావలి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట గల ఎన్టీఆర్ విగ్రహానికి మరియు వైకుంఠపురం లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భారీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే రక్తదానం చేసి అందరినీ రక్తదానం చేసేలా ప్రేరేపించారు. ఎన్టీఆర్ అభిమానులు, నందమూరి వంశాభిమానులు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి రక్తదానం చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ వర్ధంతి రోజున నేను రక్తదానం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. స్వచ్ఛందంగా రక్తదానం చేయుటకు వచ్చిన ప్రతి ఒక్కరికీ అభినందనలు అని అన్నారు. పేదల అభ్యున్నతికి కృషి చేసింది, తెలుగువారి ఆత్మగౌరవం నిలబెట్టిన దేవుడు ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ ఆశయ సాధనలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ప్రగతిపథంలో ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. చంద్రబాబు సహకారంతో, టీఆర్ స్ఫూర్తితో కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

శ్రీ కాళహస్తిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

శ్రీ కాళహస్తి - పెన్ పవర్, జనవరి 18

స్వర్గీయ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ నందమూరి తారకరామారావు వర్ధంతి సందర్భంగా శ్రీ కాళహస్తి పట్టణం లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద కీర్తిశేషులు మాజీ మంత్రివర్యులు శాసనసభ్యులు బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ ఎన్టీఆర్ విగ్రహమునకు పాలాభిషేకం చేసి అశ్రువ నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని,పేదవారికి కుడు,గుడు,నీడ కల్పించేలా తనపాలన ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా పట్టణ అధ్యక్షులు జి. విజయకుమార్, తిరుపతి పార్లమెంట్ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం సుబ్బయ్య,వన్నేకుల క్షత్రియ కార్పొరేషన్ సభ్యులు మిన్నల రవి తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొటి మంది పసుపు సైనికులను తయారు చేసిన నారా లోకేష్. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి

శ్రీ కాళహస్తి - పెన్ పవర్,జనవరి 18

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్యా,ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ అధ్వర్యంలో తెదేపా సభ్యత్వ నమోదులో కోటికి పైగా సభ్యత్వాలు స్వీకరించారు. కోటి మంది సైనికులను కలిగి ఉన్నట్టే. ఇది తెలుగుదేశం పార్టీ సాధించిన రికార్డు. ఇందులో నమోదైన ప్రతి సభ్యత్వం వెనుక పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పట్టుదల ప్రోత్సాహం ఉందని శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. ప్రపంచంలోనే ప్రాంతీయ పార్టీగా ఉంటు జాతీయ స్థాయిలో కోటి కి పైగా సభ్యత్వవాలు కలిగిన పార్టీగా తెదేపా ను నారా లోకేష్ నిలపడం జరిగిందని అన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం ఆయన తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు ఉన్నాయి. ఈరోజు పార్టీకి, కార్యకర్తకు మధ్య ప్రధానమైన అనుసంధాకర్తగా లోకేష్ నిలిచారు. కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా మొదటగా గుర్తొచ్చేది లోకేష్. అందుకే ఆయన పిలుపును అందుకుని ప్రతి కార్యకర్త చాలా కష్టపడి పార్టీని ఇంటింటికీ తీసుకువెళ్లారు. సభ్యత్వాలను నమోదు చేయించారు. కష్టపడిన ప్రతి కార్యకర్తకూ స్వయంగా ఫోన్ చేసి లోకేష్ స్ఫూర్తిని నింపుతున్నారని అన్నారు. ఫలితంగా ఈరోజు ఈ కోటి కి పైగా సభ్యత్వాల రికార్డును సాధించడం ఒకటైతే, సరిగ్గా పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతి సమయానికి ఈ రికార్డును సాధించడం అంటే... లోకేష్ నేతృత్వంలో కార్యకర్తలందరూ కలిసి ఇది ఆ మహానుభావునికి అర్పించిన ఘన నివాళిగా భావిస్తున్నాం అని బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో భారీ వృక్షాల నరికివేత

పలమనేరు జనవరి 18,(పెన్ పవర్)

నియోజకవర్గపరిధి గంగవరం మండలంలోని పత్తికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని భారీవృక్షాల నరికివేతపై పలువురు నుండీ భిన్నాభి ప్రాయాలతో పాటు విమర్శలకు దారితీసింది. ఆరోగ్య కేంద్రం నందున్న భారీ వృక్షాలైన నిద్రబాగి, మామిడి,నీలగిరి తదితర వృక్షాలను సంబంధిత అధికారులు మరియు పంచాయతీకి నాయకులకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆసుపత్రి అధికారులు ఏకపక్ష నిర్ణయాలతో చెట్లను నరికించి ట్రాక్టర్లలో తరలించి,సొమ్ముచేసుకొన్నారని గ్రామస్తులు ఆరోపించారు. దీనిపై స్పందించిన ఆరోగ్యకేంద్రం వైద్యులు మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ.. ఆసుపత్రి ప్రహరీవద్ద నున్న భారీవృక్షాల కారణంగా ప్రహరీ గోడ చీలికలు ఏర్పడి పడిపోవడానికి సిద్ధంగా ఉందని,అంతే కాకుండా వాటి ద్వారా పాములు మరియు విష పురుగులు ఆసుపత్రిలోకి వస్తున్నట్లు స్థానిక అధికారపార్టీ నాయకులు మరియు పంచాయతీ సర్పంచ్ దృష్టికి తీసుకొని వెళ్లి, నాయకులు అనుమతి తీసుకుని వృక్షాలు కొట్టించడం జరిగిందన్నారు.నరికిన చెట్ల దుంగల ద్వారా వచ్చే ఆదాయాన్ని నాయకుల సూచనల మేరకు ఆసుపత్రి అభివృద్ధి పనులకు మాత్రమే ఖర్చు చేస్తామని ఆయన వివరించారు.

సరోజినీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాస్టర్లకు దుస్తులు పంపిణీ

కొనకనమిట్ల పెన్ పవర్ జనవరి 18

కొనకనమిట్ల, పొదిలి, తర్లు పాడు, కంభం మండలాలకు చెందిన 150 మంది పాస్టర్లకు ఎదురాళ్ళపాడు ఎస్సి కాలనీలో సరోజినీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డైరెక్టర్ కాంతారావు ఉచి తంగా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కాంతారావు మాట్లాడుతూ...ఫౌండేషన్ ద్వారా అనాథ పిల్లలను చదివించటం జరుగుతుందన్నారు.ప్రతి ఏటా పండు గలకు పేదలకు దుస్తులు అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కంభం, తర్లుపాడు, పొదిలి,కొనకనమిట్ల మండలాల పాస్టర్ల అసోసి యేషన్ అధ్యక్షులు ఇమ్మానియేలు,రెవరెండ్ విజయ్ కుమార్, గొంగటి ఎలియా, నిశనం ఇమ్మానియేలు,కె రవికుమార్, ఎదురాళ్లపాడు సంఘ కాపరులు పందిటి ఏసేబు, పి.వెలుగొండయ్య,జాన్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక ఎన్టీఆర్

- ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు, ఒంగోలులో వాడ వాడల ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమాలు,

టిడిపి కార్యాలయంలో ఎన్టీఆర్ కు నివాళులర్పించిన దామచర్ల, వేలాది మందికి అన్నదానం, భారీ సంఖ్యలో రక్తదానం

స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 18

తెలుగువారి ఆత్మగౌరవానికి, ప్రపంచంలోనే తెలుగు ఉనికికి గౌరవమైన ప్రతిష్ట చేకూర్చిన మహనీయులు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ డాక్టర్ నందమూరి తారకరామారావు అని ఒంగోలు శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు అన్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా ఒంగోలు నగరంలోని గుంటూరు రోడ్డులో టీడీపీ కార్యాలయం నందు దామచర్ల జనార్దన్ రావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ముందుగా రక్తదాన శిబిరం ను జనార్దన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 108 మంది రక్తదానం చేశారు. అనంతరం ఒంగోలు నగరంలోని పలు ప్రాంతాలలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదానం కార్యక్రమంలో వేలాది మంది పాల్గొన్నారు. నగర తెదేపా అధ్యక్షుడు కొఠారి నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో జనార్దన్ మాట్లాడుతూ తెలుగుజాతికి కీర్తిని తెచ్చి తెలుగు వారందరికీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. సినీ రంగంలోనే కాక నిజ జీవితంలో కూడా నిజమైన నాయకుడిలా నిలబడ్డ వ్యక్తి ఎన్‌టీఆర్ అన్నారు.రంగులు పూసుకునే వ్యక్తి రాజకీయాల్లోకి వచ్చారని ఎన్టీఆర్ ను హేళన చేశారని, కానీ ఆయనే తెలుగు రాష్ట్ర రాజకీయ ముఖ చిత్రాన్నే మార్చేశారని గుర్తు చేశారు. ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు, పేదలకు కూడు, గూడు, గుడ్డ వంటి సంస్కరణలు తెచ్చారని అన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ లో కోటికి పైగా ప్రజలు అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు తీసుకున్నారని చెప్పారు.ఈ కార్యక్రమం లో నగర మేయర్ గంగాడ సుజాత,మాజీ మునిసిపల్ చైర్మన్ లు మంత్రి శ్రీనివాసరావు, యక్కల తులసీరావు, జనసేన నాయకులు షేక్ రియాజ్, కంది రవిశంకర్, నగర మేయర్ సుజాత, వైవీ సుబ్బారావు, బీజేపీ నాయకులు ఈదర మోహన్, టీవీ శ్రీరాంమూర్తి, కామేపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలి

తమలోని నైపుణ్యాలను వెలికి చూపి ఉన్నత స్థానానికి ఎదగాలి

మెగా జాబ్ ఫెయిర్ లో ఎమ్మెల్యే ఏలూరి

217 మంది డిగ్రీ బీటెక్ యువతీ యువకులు హాజరు

స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 18

యువత తమలోని నైపుణ్యాలను వెలికి తీసి వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. శనివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సారధ్యంలో గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ హెచ్ఆర్ కో ఆధ్వర్యంలో టెక్ మహీంద్రా కంపెనీ జాబ్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ యువతీ యువకులు కృషి పట్టుదలతో భవిష్యత్తుకు లక్ష్యాలను నిర్దేశించుకుని ముందడుగు వేయాలన్నారు. రేపటి భవిష్యత్తుకు మేధస్సు పెట్టుబడని వివరించారు. ఉన్నత చదువులు చదివి బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడమే తల్లిదండ్రులకు మీరిచ్చే బహుమతి అన్నారు. నియోజకవర్గంలోని యువత యువకుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేందుకు తన వంతు బాధ్యతగా జాబ్ ఫెయిర్ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఉన్నత ఆశయంతో ప్రతి ఒక్కరి భవిష్యత్తును తీర్చిదిద్దేలా ఆర్భాటం లేకుండా క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాన్ని పంపించి వారి వివరాలను నమోదు చేసి అవకాశాలకు అనుగుణంగా వారి విద్యార్హతను బట్టి ఈ జాబ్ ఫెయిర్ నిర్వహిస్తున్నామని వివరించారు. విద్యార్థులకు మెరుగైన నైపుణ్యాలను శిక్షణ ఇచ్చేందుకు కోచింగ్ సెంటర్ ను ఏర్పాటుచేసిన చర్యలు తీసుకుంటానన్నారు. విద్యార్థులకు మంచి శిక్షణ ఇచ్చి వారి ఉన్నతికి కృషి చేస్తానన్నారు. ప్రతి ఒక్కరూ వంద రోజులు పాటు కృషి చేస్తే ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా వస్తాయన్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఇప్పుడే ఆర్థిక వ్యవస్థ కుదుటపడుతుందని పరిశ్రమలు, ఉద్యోగ అవకాశాలు కచ్చితంగా వస్తాయన్నారు. ఏదైనా సాధించాలి అంటే కొంత సమయం పడుతుందని ఉద్యోగ అవకాశాలు కోసం ఎంతోమంది విద్యార్థులు ఎదురుచూస్తున్నారు. చదువుతోపాటు , నైపుణ్యాలు, కష్టపడే తత్వం స్పష్టంగా మాట్లాడే విధానం అలవర్చు కోవాలన్నారు. సమాజంలో ఉన్న పరిస్థితులను బట్టి ఏదో ఒక అవకాశం చిన్నదైనా మనం విడిచి పెట్టకుండా దానిలో మెరుగ్గా ఎదిగేలా ఉన్నప్పుడు అంచలంచలుగా ఎదిగే అవకాశం ఉందని విద్యార్థులకు తెలిపారు. ఉచితంగా జాబ్ ఫెయిర్ 250 మంది యువతీ యువకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఐటీ కంపెనీ ఫాంగ్ టెక్ ల్యాబ్ అధినేత జిల్లెల్లముడి వెంకట్, హెచ్ఆర్ కంపెనీ ప్రతినిధి కార్తీక్ పాల్గొన్నారు.

తెలుగు నేలపై ఎన్టీఆర్ ది చెరగని సంతకం

- ఎన్టీఆర్ వర్ధంతిలోఎమ్మెల్యే ఏలూరి

స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 18

తెలుగు నేలపై ఎన్టీఆర్ ది చెరగని సంతకం అని, తెలుగువారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శనివారం ఎన్టీఆర్ 29 వర్ధంతిని పురస్కరించుకొని క్యాంపు కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు ప్రపంచవ్యాప్తంగా ధ్వనించిందన్నారు. పార్టీ స్థాపించి 9 నెలలలోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పార్టీని స్థాపించి, ప్రజల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మహనీయుడని కొనియాడారు. పరిపాలనా పరంగా ఎన్నో సంస్కరణలు తెచ్చిన ఘనత ఎన్టీఆర్ దేనన్నారు. ఆయన వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న చంద్రబాబు అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించారన్నారు. 40 ఏళ్లుగా అధికారంలో ఉన్న లేకున్నా పసుపు జెండా గౌరవం తగ్గకుండా పార్టీ కోసం కృషి చేస్తున్న నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఇసుక దర్శి గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మమేకమై సమస్యలపై చర్చించారు. అనంతరం యద్దనపూడి మండలం అనంతవరం గ్రామంలో పలు సిసి రోడ్లు గోకులాలను ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ కళాపరిషత్ నాటికల పోటీలను ప్రారంభించారు.

వాహనదారులకు కౌన్సిలింగ్

పొన్నలూరు పెన్ పవర్ జనవరి 18

స్థానిక పోలీస్ పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనదారులకు అధిక లోడ్ తో వెళ్తున్న ఆటో ట్రాక్టర్ డ్రైవర్ లకు ఎస్సై కె అనూక్ శనివారం నాడు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిమితికి మించి మనుషులను ఆటోలలో ట్రాక్టర్ లలో గమ్యస్థానాలకు చేర్చటంలో విఫలమవుతున్నారని, కూలి పని చేసుకుంటూ జీవనం చేస్తున్న వారి జీవితాలతో ఆటలాడుకోవద్దని హెచ్చరించారు, ఈ సందర్భంగా ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని వ్యవసాయ కూలీ పనులకు వెళ్లే వారిని పరిమితంగా ఎక్కించుకోవాలని సూచించారు, ట్రాఫిక్ నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు, ప్రతి ఒక్క ఆటో డ్రైవర్ నియమనిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని నియమాలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ నియమాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంచముఖ ఆంజనేయస్వామికి రూ:10,116/- విరాళం

గుడ్లూరు, పెన్ పవర్, జనవరి 18

మండలంలోని చెమిడిదపాడు బస్టాండ్ వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం నిర్మాణం కోసం గుడ్లూరు గ్రామానికి చెందిన అర్.ఎం.పి వైద్యులు తంగెళ్ల వెంకట విజయ రామరాజు, దర్మపత్ని అనంద గంగా భవాని కుటుంబ సభ్యులు 10,116/- రూపాయల విరాళం ట్రస్ట్ అధ్యక్షులు ఆలూరి వెంకట హనుమంతరావుకు అందించారు.శనివారం ఉదయం ఆలయ నిర్మాణ ప్రాంగణంకు కుటుంబ సభ్యులుతో కలిసి వచ్చి పూజ అనంతరం మొత్తం విరాళం అందించారు. ఆలయ నిర్మాణం కోసం విరాళం ఇచ్చిన విజయ రామరాజుకు కుటుంబ సభ్యులకు శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారి ఆశీస్సులు ఎల్ల వేళలా ఉండాలని కోరుకుంటూ ట్రస్ట్ తరపున వారికీ కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి వ్యాపారస్తుడు తమ వ్యాపార దుకాణాలలో సీసీ కెమెరా ఏర్పాటు చేయాలి

సీఐ భీమా నాయక్, ఎస్సై కిషోర్ బాబు

పెన్ పవర్ పామూరు జనవరి 18

ప్రతి వ్యాపారస్తులు దుకాణాలలో తప్పనిసరిగా సీసీ కెమెరా ఇరువైపులా ఏర్పాటు చేయాలని సీఐ భీమా నాయక్ అన్నారు. పట్టణములోని పలు షాపులకు యజమానులతో మాట్లాడుతూ ఇరువైపులా తప్పనిసరిగా రోడ్డు కనిపించే విధంగా దుకాణదారులకు సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని షాప్ భద్రతే కాకుండా సమాజం కోసం తమ వంతు కృషి చేయాలని, మరియు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఇరువైపులా అడగటైజ్మెంట్ బోర్డులను తొలగించాలని వారు సలహాలు సూచనలు దుకాణ యజమానులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై టి కిషోర్ బాబు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గుడ్లూరులో ఘనంగా స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహణ

గుడ్లూరు, పెన్ పవర్, జనవరి 18

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి మాసంలో మూడవ శనివారము నిర్వహించాలని సూచించడంతో, మండలం లోని పలుచోట్ల ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ భవనాల సముదాయంలో ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు, తహశీల్దార్ స్వర్ణ, సర్పంచ్ పాలకీర్తి శంకర్, ఎం.ఆర్.సీ కార్యాలయం నందు ఎం.ఈ.ఓ గోవర్ధన్, పీ.హెచ్.సీ నందు డాక్టర్ మారుతీరావు తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర దివాస్ ప్రతిజ్ఞ ను చేశారు. తొలుత ప్రభుత్వ భవనాల సముదాయ ప్రాంగణం నుండి బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ కూడలిలో మానవహారంగా ఏర్పడగా సీఐ మంగారావు వారితో ప్రతిజ్ఞ చేయించారు. పలుచోట్ల స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించి, మురుగు ఉన్నచోట బ్లీచింగ్ చల్లించారు. స్వచ్ఛ ఆంధ్ర దివాస్ గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు ఎపిఓ అబ్దుల్లా, ఏవో రవికుమార్, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కోటపాటి జనార్దన్ రావును పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన పెన్‌పవర్ రిపోర్టర్ సాయి



పెన్ పవర్ పామూరు జనవరి 18

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ప్రముఖ పారిశ్రామికవేత్త కోటపాటి జనార్దన్ రావు జన్మదిన సందర్భంగా శనివారం బొట్లగూడూరు లోని వారి నివాసంలో నాగి సాయికుమార్ శాలువా కప్పి, పూలమాలతో కరించి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు షేక్ ఖాజా నిహాల్, రెహమాన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

సంక్షేమ పాలనకు ఆద్యుడు ఎన్టీఆర్ దొనకొండలో

ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

దొనకొండ జనవరి 18 పెన్ పవర్

మండల కేంద్రంలో అన్న నందమూరి తారక రామారావు గారి 29వ వర్ధంతి సందర్భంగా, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ టిడిపి యువనాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ తదుపరి అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ....

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘనమైన నివాళులు అర్పించడం ద్వారా జాతి నిర్మాణానికి శ్రీకారం చుడదాం... మహానటుడిగా, ప్రజానాయకుడిగా ఒకే జీవితంలో రెండు చరిత్రలు సృష్టించిన శకపురుషుడు ఎన్టీఆర్. ప్రజాహిత పాలనకు, సంక్షేమ పథకాలకు ఆద్యుడిగా, తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా, జాతీయ రాజకీయాలకు సరికొత్త దిశా నిర్దేశం చేసిన ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని స్మృతికి నివాళులు అర్పిద్దాం. రాజకీయాల్లో మహిళల, బడుగు వర్గాల ప్రాతినిధ్యాన్ని పెంచేందుకు, అట్టడుగు వర్గాలకు సంక్షేమాన్ని అందించేందుకు, మహిళలకు ఆస్తి హక్కు, బీసీలకు రిజర్వేషన్లు, రెండు రూపాయలకే కిలో బియ్యం వంటి పథకాలతో సమసమాజ స్థాపనకు బాటలు వేసిన ఎన్టీఆర్ ఆశయ సాధనకు మనందరం కృషిచేద్దాం. ఆ దేవుడెలా ఉంటాడో తెలియని భారతీయులకు ఎన్టీఆర్ పోషించిన శ్రీరామ, శ్రీకృష్ణ, శ్రీనివాస, శివుడు, సత్యనారాయణ స్వామి వంటి పాత్రలే నిలువెత్తు సాక్ష్యాలుగా నిలిచాయి. పౌరాణిక, జానపదాల్లో అనితరసాధ్యంగా నటించిన ఎన్టీఆర్ సాంఘికాల్లోనూ, చారిత్రకాల్లోనూ తనదైన బాణీ పలికించారు. సినిమా రంగంలో ఎన్టీఆర్ సాధించిన అపూర్వ విజయాలకు, నభూతో నభవిష్యత్ అన్న చందాన సాగిన సక్సెస్‌కు కొదువే లేదు. ఆయన చిత్రాలు నెలకొల్పిన రికార్డులు ఈ నాటికీ చెక్కు చెదరకుండా ఉన్నాయంటేనే ఎన్టీఆర్ స్టార్ డమ్ ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చు. అనేక విలక్షణమైన పాత్రలలో జీవించి, అలరించారు రామారావు. ముఖ్యంగా పేదవాడి పక్షం నిలచి పోరాడే నాయకునిగా నటరత్న అభినయం సామాన్యులను ఇట్టే ఆకట్టుకుంది. దాంతో రామారావు తమకోసమే జన్మిచాడనీ ఎందరో భావించారు. తమ గుండె గుడిలో తనను ఆరాధిస్తున్న సామాన్యుల కోసం ఏదైనా చేయాలి అనే సత్సంకల్పంతోనే ఎన్టీఆర్ రాజకీయ ప్రవేశం చేశారు. 1982 మార్చి 29న తన మాతృభాషను స్మరిస్తూ 'తెలుగుదేశం' పార్టీని నెలకొల్పారు ఎన్టీఆర్. కేవలం తొమ్మిది మాసాల వ్యవధిలో తెలుగునేలపై పర్యటించి, 1983 జనవరి 5న జరిగిన ఎన్నికల్లో విజయధంకా మోగించారు. జనవరి 9వ తేదీన తొలిసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 1984 ఆగస్టులో ఎన్టీఆర్ పదవీచ్యుతిడిని చేసినప్పుడు, కేవలం మాసం రోజుల్లో ఆయనను మళ్ళీ ముఖ్యమంత్రిగా నిలపడంలో ప్రజలు సాగించిన పోరాటం ఓ చరిత్రగా నిలచింది. 1984లో తన ప్రాంతీయ పార్టీని జాతీయ పార్లమెంట్ లో ప్రతిపక్షంగా నిలిచేలా చేసిందీ ఎన్టీఆర్ కరిజ్మానే. వరుసగా 1983, 84, 85 సంవత్సరాలలో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ఘనత కూడా రామారావు సొంతమే. 1994లో ప్రత్యర్థి పార్టీని ప్రతిపక్షహోదాకు కూడా అరత సాధించని విధంగా ఓడించిందీ ఎన్టీఆరే. ఇంతటి అపూర్వ విజయాలు సాధించిన ఎన్టీఆర్ తెలుగువారయినందుకు అందరూ గర్వించారు. అందుకే ఆయనను సదా స్మరించుకుంటూ ఉన్నారు. మనలాంటి యువ నాయకత్వానికి ఎన్టీఆర్ ఆదర్శం.; ఆనాడు ఎన్టీఆర్ మంత్రివర్గంలో మా తాతగారు గొట్టిపాటి హనుమంతరావు గారు పనిచేయడం నాకు ఎంతో గర్వంగా ఉంది ఈ ప్రాంతంలో మా గొట్టిపాటి వారి అభివృద్ధికి ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న ఎన్టీ రామారావు గారి సహకారం ఈనాటికి కూడా మనం మరువలేము ఆయన స్ఫూర్తితో నేను గొట్టిపాటి వారసురాలుగా దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మార్చి చూపిస్తానని మీ అందరికీ ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను.;; క్రితం ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ,; ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ,; ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ సారధ్యంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి రాష్ట్రంగా ఈ ఏడు నెలల పాలనలో ప్రజలు ఎంతో ఆనందంగా పయనిస్తున్నారు అని చెప్పడానికి గర్వపడుతున్నాను.;; కూటమి ప్రభుత్వంలో ప్రజల అవసరాలు తీర్చడంతో పాటు స్వేచ్ఛగా ఆనందంగా జీవిస్తున్నారు.;; నిన్నటి సంక్రాంతి చూశారు మీరు మన దర్శి పట్టణంతోపాటు రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి సంక్రాంతిగా జరుపుకున్నాము ఇదే స్ఫూర్తితో దర్శి ప్రాంతంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు మీరందరూ సంపూర్ణ సహకారాన్ని అందించాలని అభివృద్ధిని ఆదరించాలని మరొక్కసారి మీ అందరిని కోరుకుంటూన్నాను. ఈ కార్యక్రమం లో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దొనకొండ మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వర రావు నియోజకవర్గ బి సి సెల్ అధ్యక్షులు మోడీ వెంకటేశ్వర్లు వివిద హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు మరియు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



మహోన్నతమైన వ్యక్తిత్వం గల ప్రజా నాయకుడు స్వర్గీయ ఎన్టీ రామారావు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా. తెలుగు ఉపాధ్యాయులు, అల్లినగరం గ్రామానికి చెందిన మునగనూరి రామకృష్ణ రచించిన కవిత.

కొమరోలు పెన్ పవర్ జనవరి 18.

నిమ్మకూరు నందు కమ్మ కులంబున
జననమొంది నాడు జగము మెచ్చ
చిత్రసీమ కొరకు చెన్నపట్నము కేగె
నందమూరి రామ సుందరుండు...
రామకృష్ణుడన్న రావణాసురుడన్న
దేవ దేవుడన్న దేవుడన్న
కలియుగంబునందు కన్పించు మీరేను
నందమూరి రామ సుందరుండు....
రాజకీయమందు రారాజు మీరేను
నాంధ్ర రాష్ట్రమెల్ల నదరగొట్టి
యద్వితీయమైన యౌదార్యమును జూపు
నందమూరి రామ సుందరుండు....
రాజకీయమైన రంగ స్థలంబైన
సాటిలేరు మీకు నేటివరకు
పాలనంబునందు చలన చిత్రమునందు
నందమూరి రామ సుందరుండు....
తెలుగు దేశమందు తెలుగు ప్రజలుమిమ్ము
మరువలేరు సామి మరులువదలి
తెలుగు ప్రజలమదిన వెలుగు చుందురెపుడు
నందమూరి రామ సుందరుండు....
సర్వమున్ను వదలి స్వర్గసీమకు నేగె
నాంధ్రదైవమైన యందగాడు
తెల్గువారి మనసు తల్లడిల్లం గాను
నందమూరి రామ సుందరుండు....

వినమ్రతతో.....
రామకృష్ణ మునగనూరి

తెలుగు ప్రజల ఆరాధ్యదైవం ఎన్ టి ఆర్

పొన్నలూరు పెన్ పవర్ జనవరి18

స్థానిక కేంద్రమైన పొన్నలూరు మూడు విగ్రహాల కూడలిలో నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు మండవ పుల్లయ్య విగ్రహాలకు మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి నివాళులార్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుజాతి ఆరాధ్య దైవం నందమూరి తారక రామారవు అని అన్నారు.ఎన్టీఆర్ సినీ, రాజకీయ రంగాలపై చెరగని ముద్ర వేసి పార్టీని స్థాపించి తొమ్మిది నెలలోనే అధికారంలోకి వచ్చిన మహానుభావుడు నందమూరి తారక రామారావు అని అన్నారు.రాజకీయాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చి బడుగు బలహీన వర్గాలకు ఎన్టీఆర్ అండగా నిలిచారని అన్నారు. పేదలకు జనతా వస్త్రాలు, పక్కా గృహాలు, కిలో బియ్యం రూ.2 కే అందించిన ఘనత ఎన్టీఆర్ దే అని అన్నారు.తెలుగు మహిళలందరి నోట అన్నా అని పిలిపించుకున్న ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు.ఎన్టీఆర్ ది విగ్రహం కాదు, తెలుగుజాతి ఆత్మగౌరవానికి చిహ్నం అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల మాజీ పార్టీ అధ్యక్షులు మండవ ప్రసాద్ మండవ మురళి మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసులు మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్ కర్ణ కోటిరెడ్డి గుమ్మల్ల వెంకట్రావు వెలగపూడి శ్రీనివాసులు పిల్లి నారాయణ రెడ్డి వెంకట నరసింహారావు మండలంలోని పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

లేప్రసీ వ్యాధి గుర్తింపు, లక్షణాలు, అవగాహణపై సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహణ

గుడ్లూరు, పెన్ పవర్, జనవరి 18

మండల కేంద్రమైన గుడ్లూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు సిబ్బందికి ఎల్.సీ.డీ.సీ (లేప్రసి కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్) శిక్షణ తరగతులను స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మారుతీరావు శనివారం నిర్వహించారు. డాక్టర్ మారుతీరావు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ నెల 20 వ తేదీ నుండి ఫిబ్రవరి నెల 2 వ తేదీ వరకు లెప్రసి (కుష్టు వ్యాధి) వ్యాధి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి, వారికి ముందుగా అవగాహన కల్పించడానికి , అవసరమైతే (వ్యాధి నిర్ధారణ అయితే) చికిత్స అందించ డానికి సంభందించిన ట్రైనింగ్ కార్యక్రమమును స్టాఫ్ కు ఇవ్వడం జరిగినదని వైద్యాధికారి డాక్టర్ మారుతీరావు తెలిపారు. ఈ 14 రోజులు మండలంలోని అన్ని గ్రామాల్లోని అన్ని గృహాలను ఆశా కార్యకర్తలు సందర్శించి,చర్మం పై రాగి రంగు మచ్చలు,చర్మం పై స్పర్శ లేకపోవడం,కను రెప్ప మూతబడి ఉండటం, చర్మం పై బుడిపేలు ఉండటం, పాదము లలో గాయాలు ఉన్నట్లు ఉన్న వారిని గుర్తించడం, మొదలగునవి సర్వే చేయాలని వైద్యాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో సీ.హెచ్.ఓ భాస్కరరావు, హెచ్.ఈ.ఓ ఆరిఫ్, పీ.హెచ్.ఎన్ వరలక్ష్మి, ఏ.ఎన్.ఎం లు, ఎం.ఎల్.హెచ్.పీ లు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

వాడవాడల్లో లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్

ఎన్టీఆర్ 29వ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

ముక్కు నరసింహారెడ్డి, పువ్వాడి వెంకటేశ్వర్లు ,యారవ శ్రీనివాసులు

పెన్ పవర్ పామూరు జనవరి 18

పట్టణంలోని సత్యనారాయణ స్వామి దేవస్థానం నందు శనివారం లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ కార్యక్రమం ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహముకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి నాయకులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం రక్తదాతలకు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదగా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎన్టీఆర్ ప్రజలను చైతన్య పరుస్తూ చైతన్యరథంపై ఆంధ్రప్రదేశ్ నలుమూలలకూ ప్రచార యాత్రను సాగించాడు. చైతన్యరథమే ప్రచార వేదికగా, నివాసంగా మారిపోయింది. ఒక శ్రామికుడివలె ఖాకీ దుస్తులు ధరించి, నిరంతరం ప్రయాణిస్తూ, ఉపన్యాసాలిస్తూ ప్రజల హృదయాలను దోచుకున్నాడు. ఆంధ్రుల ఆత్మగౌరవ పరిరక్షణ అనే ఒక ఉద్వేగభరితమైన అంశాన్ని తీసుకుని ప్రజల మనోభావాలను తీవ్రంగా ప్రభావితం చేసాడు. కాంగ్రెసు అధికారాన్ని కూకటివేళ్ళతో పెకలించివేసిన ప్రచార ప్రభంజనమది వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం పార్టీ, బిజెపి పార్టీ నాయకులు బండ్ల నారాయణ, వాయునేని రాఘవ, శేషం మోసే సోమిశెట్టి లక్ష్మీనారాయణ,కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బొలెరో వాహనం ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి

కొనకనమిట్ల పెన్ పవర్ జనవరి 18

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన కొనకనమిట్ల మండలం చౌటపల్లి గ్రామంలో శనివారం తెల్లవారు జామున చోటుచేసుకుంది.గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం... చౌటపల్లి గ్రామానికి చెందిన సిరిగూరి పెద్ద నాగయ్య (65) ఇంటి వద్ద నుండి తెల్లవారు జామున టీ కి వెళ్లేందుకు జాతీయ రహదారి 565 రోడ్డు సైడ్ నడిచి వెళ్తున్నాడు.అదే సమయంలో మార్కాపురం నుండి పొదిలి వైపు వెళ్తున్న బొలెరో వాహనం వేగంగా వచ్చి వెనుకవైపు నుంచి నాగయ్యని ఢీ కొట్టడంతో బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలియచేశారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ప్రమాదం జరిగిన స్థాలనికి చేరుకుని..ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజ్ కుమార్ తెలియచేశారు.

రోడ్డు నియమ నిబంధనలను పాటించకపోతే చర్యలు తప్పవు

పొదిలి ఎస్ ఐ వేమన

పొదిలి, పెన్ పవర్ జనవరి 18

వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలను పాటించకపోతే, అటువంటి వారిపై చర్యలు తప్పవని పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమన హెచ్చరించారు శనివారం రాత్రి ఆయన పట్టణంలోని పెద్ద బస్టాండు సెంటర్లో వాహనాల తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్ ఐ వేమన మాట్లాడుతూ వాహనదారులు తాము ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను ఉంచుకోవాలన్నారు అలాగే రోడ్డు నియమ నిబంధనలను పాటిస్తూ, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ఆయన సూచించారు సరైన పత్రాలు లేకుండా ప్రయాణిస్తున్న వారిని విచారించి అపరాధ రుసుమును విధించారు అలాగే మళ్ళీ ఇటువంటి సంఘటనలు జరిగితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ ఐ వేమనతోపాటు పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

ఎన్టీఆర్ సేవాస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలి

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు –ఎన్టీఆర్ చిరస్మరణీయుడు –ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

బడుగు బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా నిలిచిన మహానుభావుడు ఎన్టీఆర్ –మాజీ ఎమ్మెల్యే దివి శివరాం

రక్తదాన శిబిరం ప్రారంభించిన ఇంటూరి, కంచర్ల, దివి –ఘనంగా ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు

కందుకూరు పెన్ పవర్, జనవరి 18

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు సేవాస్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా కందుకూరు పట్టణంలోని స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, శాసనమండలి విప్ తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుండి శ్రీ వెంగమాంబ ఫంక్షన్ హాల్ వరకు కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని ధన్యాసి మాలకొండయ్య హాస్పిటల్ వద్ద ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు.

స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం ప్రారంభించారు.శ్రీ వెంగమాంబ కళ్యాణ మండపంలో పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహనీయుని వర్ధంతి కార్యక్రమంలో శాసనసభ్యునిగా పాల్గొనటం తన అదృష్టమని తెలిపారు. పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేసిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని చెప్పారు. ఆయన స్ఫూర్తితో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యువ నాయకులు నారా లోకేష్ పార్టీని రాష్ట్రాన్ని దిగ్విజయంగా నడుపుతున్నారని వివరించారు.

ఎన్టీఆర్ అంటే మూడు అక్షరాలు కాదని ఒక ప్రభంజనం అని అటు సినిమా రంగంలోనూ ఇటు రాజకీయ రంగంలోనూ ఆయన నెంబర్ వన్ గా నిలిచారు. సినిమా రంగంలో అన్ని రకాల పాత్రలు పోషించి చిరస్థాయిగా నిలిచారని రాజకీయ రంగంలో పార్టీని స్థాపించిన తొమ్మిది నెలలోనే అధికారంలోకి వచ్చి రికార్డ్ సృష్టించారని పేర్కొన్నారు.

పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం, స్త్రీలకు సమాన ఆస్తి హక్కు ఇలాంటి ఎన్నో సంస్కరణ ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడని, తెలుగువారి ఆత్మగౌరవాన్ని అంతర్జాతీయంగా చాటి చెప్పిన మహనీయుడు నందమూరి తారక రామారావుని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు కొనియాడారు. గత సార్వత్రిక ఎన్నికల్లో కందుకూరు నియోజకవర్గంలో భారీ మెజార్టీతో నన్ను శాసనసభ్యునిగా గెలిపించిన ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని తెలిపారు.పార్టీ గెలుపు కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, వారికి ఎటువంటి కష్టం రాకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.

కందుకూరు నియోజకవర్గాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు నారా లోకేష్ సహకారంతో నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి పదంలో నడుపుతానని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు.

ఈ సందర్భంగా శాసనమండలి విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ తెలుగువారి గుండెల్లో ఎప్పటికీ చిరస్మనుడిగా నిలిచిపోయే నాయకుడు నందమూరి తారకరామారావు అని తెలిపారు. ఢిల్లీని గజగజలాడించడమే కాకుండా తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన నాయకుడు నందమూరి తారక రామారావు అని, సంక్షేమానికి సరికొత్త అర్థాన్ని తీసుకొచ్చారు అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించారని ప్రభుత్వం అంటే పాలకులు కాదు సేవకులు అని చెప్పిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని అదే స్ఫూర్తితో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నాయకుడు నారా చంద్రబాబునాయుడు అని తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువ నాయకులు నారా లోకేష్ సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందని, నందమూరి తారకరామారావు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ మహిళలకు డ్వాక్రా రుణాలు వంటి పథకాలను ప్రవేశపెట్టారని ఎమ్మెల్సీ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలియజేశారు.డాక్టర్ దివి శివరాం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా నిలిచిన మహనీయుడు నందమూరి తారక రామారావు అని తెలియజేశారు. ప్రతి తెలుగువాడు గర్వంగా చెప్పుకునేలా పరిపాలనందించి, పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి ఆనాటి భూస్వామ్య వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని, సామాన్యుడు రాజకీయాలకు వచ్చాడు అంటే అది ఎన్టీఆర్ చలవే అని తెలిపారు. పేదల సంక్షేమ తమ ధ్యేయంగా అప్పట్లో పేదలకు కిలో రెండు రూపాయల బియ్యం పథకం మరియు అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి పేదల ముఖంలో చిరునవ్వు చూడటం జరిగిందని డాక్టర్ దివి శివరాం తెలియజేశారు.ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం ప్రారంభించారు.కందుకూరు నియోజకవర్గం లో స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరంలో 260 మంది రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రక్తదాన శిబిరంలో తెలుగునాడు పారామెడికల్ సభ్యులు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహ, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, ఎన్టీఆర్ విగ్రహ కమిటీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు బెజవాడ ప్రసాద్, ముచ్చు శ్రీనివాసరావు, యడ్లపల్లి సుబ్బారావు, ముచ్చు వేణు, మోషే, తోకల వెంకటేశ్వర్లు, గొర్రెపాటి శ్రీనివాసరావు, గొర్రెపాటి మాధవరావు, వడ్లమూడి సురేష్, గుర్రం మాల్యాద్రి, మాదాల మాల్యాద్రి, అబ్బూరి వేణు, షేక్ మున్న, షేక్ రఫీ, ఉప్పుటూరు శ్రీనివాసరావు, చల్లా నాగేశ్వరరావు, దామా వెంకటేశ్వర్లు, చుండూరి శ్రీను, రావూరి రామకోటయ్య, రాయపాటి శ్రీనివాసరావు, ఉప్పుటూరి సుబ్బారావు, మోదడుగు వెంకటేశ్వర్లు, నరేంద్ర, చీదెళ్ల వేణుగోపాల్, పులిచర్ల వెంకటసుబ్బారెడ్డి, పోకూరి రాంబాబు, పార్లమెంట్ పార్టీ నాయకులు అనుబంధ సంఘాల సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అన్న క్యాంటీన్లో ప్రత్యేకంగా అన్నదానం

కందుకూరు పెన్ పవర్,జనవరి 18:

డాక్టర్ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం పచ్చవ నవీన్ రైతు బజార్ సెక్రెటరీ సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా టిడిపి నాయకులు ముచ్చు శ్రీను సౌజన్యంతో మిఠాయిలు పంచిపెట్టారు. వీ. సుధాకర్ మిఠాయిలతో పాటు పులిహోరను అన్న క్యాంటీన్లో ఏర్పాటు చేశారు. శనివారం సాయంత్రం భగవాన్ శ్రీ సత్యసాయి సంఘం వారు నాగసూరి శ్రీమన్నారాయణ సతీమణి పద్మావతమ్మ జ్ఞాపకార్థం అన్నదానాన్ని ఏర్పాటు చేసినట్లు సూపర్వైజర్ గుండవరపు లక్ష్మి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ క్యాంటీన్ సిబ్బంది పాల్గొని ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ప్రత్యేకమైన మిఠాయిలను అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ,మున్సిపల్ కమిషనర్ అనూష పర్యవేక్షణలో ప్రతిరోజు ఐదు రూపాయలకే భోజనము అందిస్తున్నట్లు గుండవరపు లక్ష్మి తెలియజేశారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

గంగవరపు వెంకటరావు

కందుకూరు పెన్ పవర్, జనవరి 18

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ ప్రతినిధి గంగ వరపు వెంకటరావు అన్నారు. శనివారం మండలంలోని విక్కిరాలపేట గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకట రావు మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలిపారు. గ్రామాలలో పర్యావరణాన్ని పరిరక్షించి కాలుష్య రహిత సమాజాన్ని భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మరిల్లులో నాగ సత్యలతమ్మ జన్మదిన వేడుకలు

స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 18

ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు సతీమణి నాగ సత్యలతమ్మ జన్మదిన వేడుకలు శనివారం బొమ్మరిల్లు అనాధాశ్రమం లో పిల్లల మధ్య ఒంగోలు పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ బెజవాడ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆశ్రమంలో ఉన్న పిల్లలందరికీ భోజన సదుపాయాలు కల్పించి, పిల్లల మధ్య కేక్ కటింగ్ చేశారు. కార్యక్రమంలో దామచర్ల అనీషాలక్ష్మీ, బెజవాడ మురళీకృష్ణ దంపతులు, పొనకాల అనిల్ కుమార్, కుర్ర అయ్యప్ప, నిడమానూరి పావని, పి.కావ్య, పి.మంజు, ఒంగోలు నగర్ ఐ టి డి పి సభ్యులు, స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రజల సహకారంతోనే స్వచ్ఛ ప్రకాశం సాకారం

- జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 18

ప్రజలందరి భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన ప్రకాశము జిల్లా ఆవిష్కృతమవుతుందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. ' స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ ' కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక మామిడిపాలెంలోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకు – 1 గట్టున ఉన్న యోగా సెంటర్ సమీప ముళ్ళ చెట్లను తొలగించి పరిసరాలను శుభ్రం చేసే కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు, మేయర్ గంగాడ సుజాతలతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం రోజున ' స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ 'కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఈ క్రమంలోనే స్థానిక ప్రజలను, స్వచ్ఛంద సంస్థలను, వివిధ వర్గాల ప్రతినిధులను భాగస్వాములను చేస్తూ ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచేలా పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, సంపన్నవంతమైన ప్రకాశం జిల్లా ఆవిష్కరణకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసి రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే జనార్ధన్ మాట్లాడుతూ ఒంగోలు నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. మామిడిపాలెం చెరువు కట్ట చుట్టూ శుభ్రం చేయించి ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. పరిసరాలను, పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచడంలో ప్రజలు కూడా బాధ్యతయుతంగా పనిచేసే ప్రభుత్వానికి సహకరించాలని ఆయన కోరారు. మేయర్ సుజాత మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు కూడా ప్రతి ఒక్కరు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో తమ వంతు బాధ్యత నిర్వహిస్తామని ఈ సందర్భంగా ప్రజల చేత ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు , స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.